జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 14 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 6

## రైస్ మిల్లర్లు నిబంధనలు పాటించాలి

- డిఫాల్ట్ డబ్బులను మార్చి 31లోగా మిల్లర్లు చెల్లించాలి..
- దించుకున్న ధాన్యానికి 10% బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాల్సిందే..
- ఈ అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలి..
- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా..



2 లో...




## కులగణనలో...
# దేశానికే దిక్సూచి

- పారదర్శకంగా వర్గీకరణ
- బీజేపీ,బిఆర్ఎస్ మొసలి కన్నీరు
- అభివృద్ధితోనే విమర్శలకు సమాధానం
- ఉచితంగా ఇసుక,బూడిద,మట్టి
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

*గోదావరిఖని , ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)*

50 రోజులపాటు కులగరణ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం దేశానికే దిక్సూచిలా నిలిచిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కుల గణన చేపట్టామన్నారు.బీసీల సంక్షేమం కోసమే 42% రిజర్వేషన్ కేటాయిస్తున్నామని, బీసీలకు ఆర్థిక,సామజిక న్యాయం చేయడమే తమ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.దేశం గర్వపడేలా తెలంగాణ ను అద్భుతంగా

మిగతా 2 లో...



## మాయమవుతున్న...
# పురాతన గుట్టలు

**ఆనవాళ్లు లేకుండా చేస్తున్న క్వారీ మాఫియా**

- ధనార్జనే వారి ధ్యేయం... నిబంధనలు గాలిలోకి
- మండలంలో మితిమీరుతున్న గ్రానైట్ మాఫియా ఆగడాలు
- గుట్టలను కొల్లగొట్టి జేబులు నింపుకుంటున్న గ్రానైట్ మాఫియా
- పచ్చని పొలాల్లో గ్రానైట్ క్వారీల చిచ్చు
- అనుమతులు గోరంత అక్రమాలు కొండంత
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం
- కాలుష్య కోరల్లో చుట్టుపక్క గ్రామాలు
- దుమ్ము ధూళితో శ్వాసకోస వ్యాధులు
- పర్యావరణాన్ని నిట్టనిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని అధికారులు
- మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు
- క్వారీల నిర్వహణతో కోట్లకు పడగలెత్తుతున్న యజమానులు

2 లో...








## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి
# కలెక్టర్ వైద్యం



- మూడు రోజులుగా సాగుతున్న విచారణ
- ఆర్ ఎం ఓ పై వేటు తప్పదా...?

గాడి తప్పిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రినీ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చక్క దిద్దుతున్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై జిల్లా కలెక్టర్ సీరియస్ గా తీసుకొని విచారణను వేగవంతం చేసింది.

◆ హుజురాబాద్, ప్రజాజ్యోతి

## రైస్ మిల్లర్లు నిబంధనలు పాటించాలి

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):*

డిఫాల్ట్ డబ్బులను మార్చి 31 లోగా మిల్లర్లు చెల్లించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత ఆదేశించారు. ఈ నిబంధనను మిల్లర్లు కచ్చితంగా పాటించాల్సిందేనని సూచించారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు, డిఫాల్ట్ అయిన మిల్లర్లతో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత సమీక్ష నిర్వహించారు. 2019-2020 నుండి 2023-2024 సంవత్సరంలో డిఫాల్ట్ అయిన మిల్లర్లు 25% తో కలిపి వారికి మార్చి 31 తేదీలోగా డిఫాల్ట్ అయిన డబ్బులను ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించారు. డబ్బులు చెల్లించే విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఖరీఫ్, 2024-25 సంవత్సరం దించుకున్న ధాన్యానికి సంబంధించి 10% బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. డిఫాల్ట్ అయిన మిల్లర్లకు ఇదే చివరి అవకాశం అని, స్టేట్ పుల్ బియ్యం పెట్టుకునేందుకు చివరి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను ఎప్పటికప్పుడు పాటించాలని, నిబంధన పాటించని యెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు వ్యవహరించాలని సూచించారు ఈ సమావేశములో డిస్టిక్ మేనేజర్ సివిల్ సప్లై డిఎస్ఓ, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

## కులగణనలో దేశానికే దిక్సూచి


(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి చేయబోతున్నామని,బీసీ లను,బహుజనులను హీనంగా చూసిన బీఆర్ఎస్,బీజేపీలు సామాజిక న్యాయం కోసం తాము కృషి చేస్తుంటే మొసలి కన్నీరు కారుస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఓర్వలేకనే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతూ కపట ప్రేమను చూపిస్తున్నాయి మండిపడ్డారు.ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా రామగుండం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి తీరుతానని ఎమ్మెల్యే తేల్చి చెప్పారు.అభివృద్ధితోనే విమర్శలకు సమాధానం చెబుతామని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు,మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్,పొన్నం ప్రభాకర్ గౌడ్,సీతక్క సురేఖ తదితర మంత్రుల సమక్షంలో జరిపిన సమావేశంలో బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బలోపేతం చేయాలనే లక్ష్యంగా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు చెప్పారు.అభివృద్ధి ప్రణాళికలో భాగంగానే కుల గణనను చేపట్టామని,కులగణన రిపోర్ట్ లో మిగిలిపోయిన వారు ఎవరైనా ఉంటే యుద్ధ ప్రతిపాదికన వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించబోతున్నామని,ఈ నెల16 నుంచి 28 వరకు వివిధ మార్గాల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పు కనివ్వనంగా ఎస్సీల వర్గీకరణ చేపడుతున్నామని,వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టిన తర్వాతనే పారదర్శకంగా ఎస్సీలను వర్గీకరించడం ఉన్నట్లు రాజ్ ఠాకూర్ వెల్లడించారు. రామగుండం నియోజకవర్గంలో ఇండ్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక,మట్టి, బూడిద ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.విలేఖరుల ఈ సమావేశం లో మాజీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,పార్టీ,దాని అనుబంధ సంఘాల నాయకులు కాల్వ లింగస్వామి,మహంకాళి స్వామి,కొలిపాక సుజాత,ముస్తఫా,తిప్పారపు శ్రీనివాస్,దీటి బాలరాజు,యుగేందర్,పెద్దెల్లి ప్రకాష్,తేజస్విని,బొమ్మక రాజేష్ ,శంకర్, సతీష్ పాల్గొన్నారు.

# మాయమవుతున్న పురాతన గుట్టలు

*సుల్తానాబాద్ ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)*

సుల్తానాబాద్ మండలం లోని కనుకుల తొగర్రాయి ,కదంబపూర్ పరిసర ప్రాంతాల్లో సుందరంగా కళకళలాడే గుట్టలు విచ్చలవిడిగా వెలసిన క్వారీలు, క్రషర్ల మూలంగా ప్రస్తుతం పర్యావరణం పాడవుతుంది. ఎక్కడ చూసినా దుమ్ము ధూళితో శ్మశాన వాతావరణాన్ని తలపిస్తోంది. పర్యావరణ పరిరక్షించే గుట్టలు గ్రానైట్ మాఫియా గుప్పిట్లోకి వెళ్లాయి. అధికారుల అండదండలతో కరిగిపోతున్నాయి. గుట్టల విధ్వంసంతో వన్యప్రాణులు ఆవాసం కోల్పోయి, జనారణ్యం లోకి వస్తున్నాయి. పశువులకు మేత కరువై రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పాడుతున్నా యి. సాగుభూములు బీళ్లుగా మారుతున్నాయి. సుల్తానాబాద్ మండలం పరిధిలోని, తొగర్రాయి కనుకుల, కదంబ పూర్ గ్రామాల్లో దాదాపు 8 క్వారీలు ఒక క్రషర్ ఉన్నాయి. ఆ ప్రాంతంలో పాడి పశువుల సంఖ్య పూర్తిగా తగ్గిపోతోంది. పశువుల మేతకు ఉపయోగపడే గుట్టలన్ని స్టోన్క్వారీలుగా మారాయి. దీం తో పచ్చదనాన్ని కోల్పోయినాయి. ఎటు చూసినా,బాంబుల మో తకు చిన్న జీవరాశి కూడా కనిపించకుండా పోతుంది. పర్యావరణ పరిరక్షణ అనేది మచ్చుకైనా లేకుండా పోతోంది. ఫలితంగా పెద్దవాగు చుక్క నీరు లేకుండా ఎండిపోయింది. పాడి పశువులకు మేత కరువై రైతులు చేసేదేమి లేక కబేలాకు తెగనమ్ముతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొన్నాళ్లకు పాడి పశువులను జూలో చూడాల్సి వస్తుందేమో నని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. గత 30 సంవత్సరాలుగా నడుస్తున్న క్వారీలతో ప్రజలు బిక్కు బిక్కు



మంటూ గడుపుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారి పలుకుబడితో లొంగదీసుకుంటూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**వంద హెక్టార్లలో గుట్టలు హాంఫట్.**

రెవెన్యూ, పోలీసు, మైనింగ్ , ఆర్థిక,అధికారుల నిర్లక్ష్య ధోర ణి వల్ల వందల హెక్టార్లలో వెలసిన గుట్టలు.. గ్రానైట్ మాఫియా చేతుల్లో పడి కరిగిపోతున్నా యి. వ్యవహారమంతా అక్రమంగా నడుస్తున్నా అ డిగేవారే లేరు. మైనింగ్ పొల్యూషన్ అధికారులు ఇటువైపు రానే రారు. వచ్చిన మామూళ్లు తీసుకు ని చదీచప్పుడు కాకుండా వెళ్లిపోతారనే ఆరోపణలున్నాయి.

**సామాన్యప్రజలను ఎవ్వరూ పట్టించుకోరూ..**

మండల పరిధిలోని చుట్టూ మూడు గ్రామాల విస్తీర్ణంలో క్వారీలు క్రషర్లు వెలిశాయి. ఇవన్నీ వ్యవసాయ ఆధారిత గ్రామాలు. రైతులు, రైతు కూలీలు వ్యవసాయంపైనే ఆధారపడి బతుకు సాగిస్తారు. అలాంటి జీవితాల్లో గ్రానైట్ వ్యాపారులు గుట్టల ను అక్రమించారు. బాంబుల శబ్దం, దుమ్ము కాలుష్యం వల్ల ఆరోగ్యం, పంట పొలాలు నష్ట పోతాన్నామని రెవెన్యూ, మైనింగ్ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దమొత్తంలో గ్రానైట్ దందా సాగుతున్నా గ్రామలకు రూపాయికూడా ఆదాయం లేదని..అలాంటప్పుడు మేము ఎందుకు ఇబ్బంది పడాలని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి పర్యావరణానికి గొడ్డలిపెట్టులా మారినా గ్రానైట్ దందాకు చెక్ పెట్టాలని బాధిత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే గుట్టలను గ్రానైట్ పేరుతో లీజుకు ఇవ్వకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**రాత్రి పగలు గుట్టల్లో బాంబు బ్లాస్టింగ్ లు.**

నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారాజ్యంగా రాత్రి వేళల్లో గుట్టలను బ్లాస్టింగ్ చేయడంతో ప్రక్కన ఉన్న గ్రామ ప్రజలు వ్యవసాయ పొలాల వెళ్లే రైతులు బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు అంతేకాకుండా వారి పంట పొలాలు కూడా నాశనం అవుతున్నాయి. రాయాల్టీ కూడా పూర్తిస్థాయిలో చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఓవర్ లోడ్ తో ధ్వంసం అయిన రోడ్లు ఇప్పటికి అలాగే దర్శనమిస్తున్నాయి నిబంధనలకు విరుద్ధంగా కాలం చెల్లిన లారీలలో గ్రానైట్ తరలించడం వలన రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా ఎన్నో ప్రమాదాలు కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఓవర్ లోడుతో వెళ్తున్న వాహనం, సుల్తానాబాద్ పట్టణంలోని మజీద్ మూల మీద ఉన్న ఇంటిపై పడడంతో పెను ప్రమాదాలు తప్పిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఓవర్ లోడ్ తో వెళ్తున్న సంబంధిత వెహికల్ ఇన్స్పెక్టర్ అధికారులు పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరించుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా అనుమతులు లేకుండా ఇష్ట రాజ్యాంగ క్వారీలు వెలిసాయి అందులో పని చేసే కార్మికులకు బతుకు భరోసా లేకుండా బిక్కుబిక్కుమంటూ తన పనిని కొనసాగిస్తున్నారు .కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించాలంటూ వేడుకుంటున్నారు.

**గ్రానైట్ క్వారీలను మూసేయాలి.**

గ్రానైట్ క్వారీలు క్రషర్ల వల్ల మాకు ఎలాంటి ఉపయోగం లేదు. ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా గ్రానైట్ వ్యాపారం సాగుతోంది. దీంతో పర్యావరణం దె బ్బతినటంతో విలువైన ఖనిజ సంపదను అక్రమార్కులు కొల్లగొట్టేసున్నా మైనింగ్ అధికారులు పట్టించు కోవడం లేదు. నిబంధలనకు విరుద్ధంగా అక్రమంగా న దుస్తున్న వాటిని అధికారులు తక్షణమే మూసివేయాలి మండల ప్రజలుఅధికారులను వేడుకుంటున్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి కలెక్టర్ వైద్యం

*హుజురాబాద్, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి :*

గాడి తప్పిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రినీ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చక్కదిద్దుతున్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై జిల్లా కలెక్టర్ సీరియస్ గా తీసుకొని విచారణను వేగవంతం చేసింది. గత కొంతకాలంగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అధికారి ఆసుపత్రికి వచ్చే రోగులను తన ఆసుపత్రికి పంపిస్తూ వారి వద్ద నుండి వేల రూపాయలు దండుకుంటున్నారు. గత మూడు రోజుల క్రితం " పేరుకే పెద్దాసుపత్రి " అనే శీర్షిక నా ప్రజా జ్యోతి దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ నలు



గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని వేసి విచారణకు ఆదేశించిన విషయం విధితమే. విచారణ కమిటీ గత మూడు రోజులుగా ఆస్పత్రిలో పని చేస్తున్న సిబ్బందితోపాటు వైద్యుల పై విచారణ కొనసాగిస్తూనే ఉంది. ఇప్పటికే పూర్తిస్థాయిలో వారి చిట్టాను సేకరించినట్లు సమాచారం. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ అధికారి సిబ్బందితోపాటు ప్రైవేట్ అంబులెన్సులకు కమిషన్లు ఇస్తూ తన ఆసుపత్రికి రోగులను తరలిస్తున్న విషయం విచారణ కమిటీ సభ్యుల విచారణలో తెలియనట్లు తెలిసింది.

**- ఆర్ఎంఓపై వేటు తప్పదా...?**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ గా విధులు నిర్వహిస్తున్న వైద్యులు తన సొంత ఆసుపత్రికి రోగులను పంపిస్తున్నట్లు తెలిసిందా..? సదరు అధికారిపై వేటు తప్పదా... అనే చర్చలు పట్టణంలో జోరుగా సాగుతున్నాయి. ఆసుపత్రికి వచ్చే రోగులను సిబ్బంది సహకారంతో తన ప్రైవేట్ ఆస్పత్రికి ఆర్ఎంవో రిఫర్ చేస్తున్నారని పట్టణ ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. కొంతమంది సోషల్ మీడియా వేదికగా ఆసుపత్రిలో జరిగే అక్రమాలను ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ హుజురాబాద్ ఆసుపత్రిలో పేద మధ్యతరగతి ప్రజలకు సరియైన వైద్యం అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**- సిబ్బందిపై చర్యలు తప్పవా..?**

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వైద్యులు లేకపోయినా వారే వైద్యం చేస్తూ ఆస్పత్రికి వచ్చే వారిపట్ల అసహనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్న దృష్ట్యా వారిపై సైతం చర్యలు తప్పవా అనే చర్చలు పట్టణంలో జోరందుకున్నాయి. అంతేకాకుండా ఆస్పత్రిలోని అధికారికి సహకరిస్తూ రోగులను ప్రైవేట్ కు రిఫర్ చేస్తున్న వారిపై సైతం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కుష్టు వ్యాధిపై పక్షోత్సవాల సందర్భంగా వ్యాధి నిర్మూలనపై అవగాహన

### వ్యాధిగ్రస్తులకు జిల్లా వైద్యశాఖ అధికారి చేతుల మీదుగా చెద్దర్లు, పండ్లు పంపిణీ



**ముత్తారం ఫిబ్రవరి,13 (ప్రజాజ్యోతి)**

జిల్లా వైద్య శాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, డాక్టర్ అమరేందర్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా మహాత్మా గాంధీ వర్ధంతి జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు జిల్లా ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు పక్షోత్సవాలు నిర్వహించారు. మండల పి .హెచ్. సి లో చివరి రోజున కుష్టి వ్యాధి పక్షోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా పి హెచ్ సి పరిధిలోని కుష్టి వ్యాధిగ్రస్తులైన వారికి అవగాహన చేసి చెద్దర్లు బెడ్ షీట్స్ మరియు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారి కుష్టి వ్యాధి పై డాక్టర్ అన్న ప్రసన్నకుమారి వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించరు. కుష్టు వ్యాధి అనేది సామాన్యమైన అంటువ్యాధి ఇది బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుంది ఈ వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి ఈవ్యాధిని త్వరగా గుర్తించినట్లైతే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు అని తెలిపారు ఈ వ్యాధి యొక్క లక్షణాలు చర్మం పైన స్పర్శ లేనటువంటి రాగి రంగులో లేదా గోధుమ రంగులో పాలిపోయిన ,మొద్దు బారిన మచ్చలు ఉన్నట్లయితే అనుమానించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చూపించుకోవలన్నారు ఈ వ్యాధి శాపము, పాపము ద్వారా రాదు వంశ పారంపర్యంగా రాదు అన్నారు 2027 నాటికి కుష్టు వ్యాధి రహిత భారత దేశంగా ఏర్పరచడం కోసం ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్ మరి యు పిఎస్సీ డిపిఎమ్ఓస్ సువార్త రమేష్, దేవి సింగ్, పి ఎస్ సి సిబ్బంది పాల్గొనీ కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.

# బొగ్గు గనుల్లో సింగరేణి సీ అండ్ ఎండి కార్మికులతో ముఖాముఖి

### సమస్యలపై వాకబు,పరిష్కరిస్తానని హామీ

### ప్రతి కార్మికుడు తప్పనిసరి విధులు నిర్వహించాలి





**గోదావరిఖని , ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**

సింగరేణి బొగ్గు గనుల లో సంస్థ సీ అండ్ ఎండి ఎన్.బలరాం పర్యటించారు.ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ,డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు తో కలిసి గురువారం ఆర్జీవన్ లోని వివిధ గనులలో పర్యటించారు.జిడికె11 ఇంక్లైన్, ఓసిపి5లో ఉద్యోగులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులందరు తమ కు కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని,ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం సూపర్వైజర్లు,మైనింగ్ సిబ్బంది, కోల్ కట్టర్,సపోర్ట్ మెన్,వివిధ కేటగిరీలలో పనిచేస్తున్నే ఉద్యోగులతో చైర్మన్ ముఖాముఖీ మాట్లాడారు.వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.వివిధ రకాల యంత్రాలు,విడిభాగాలు బాగా పాతవైనప్పటికీ వీటితోనే పనులు వేల్లదీస్తున్నమని,వాటి స్థానంలో నూతన మేషినరీ లను ప్రవేశపెట్టడం వల్ల పనులు పురోగతిలో కొనసాగుతాయని,వాటిని వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అందుకు సానుకూలంగా స్పందించి త్వరలోనే నిజ నిర్ధారణ చేసి వీటికి సంబంధించిన పనులను త్వరగా చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధన దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆదేశించారు.భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత దిశగా పని చేయాలనీ, తప్పనిసరిగా గని నిర్దేశిత వార్షిక లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు.తదనతరం చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జీఎం ఆఫీస్ ముందు ఉన్న డా.బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆర్జీ1 జీఎమ్ డి.లలిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్,రక్షణ జియం కే.హెచ్ యన్ గుప్త,క్వాలిటి జియం డి. బైద్య,ఏజంట్ చిలుక శ్రీనివాస్,ఓసిపి5 ప్రాజెక్టు ఆఫీసర్ కే.చంద్రశేఖర్,ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్,డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు,అధికారులు డి.వి రావు,అంజనేయ ప్రసాద్,ఆంజనేయులు,వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,మేనేజర్లు రమేష్ బాబు అనిల్ గబాలే, బి. మల్లేష్,నాయకులు స్వామీ,మద్దీ ఎల్లయ్య,అరెల్లి పోషం,సీనియర్ పి.వో హన్మంతరావు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మితే కేసులే..

### అక్రమంగా తరలిస్తున్న10 లీటర్ల నాటు సారా సీజ్..

### ముత్తారం ఎస్సై జి నరేష్..



**ముత్తారం ఫిబ్రవరి,13 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులో గురువారం రోజు ఎస్ఐ జి నరేష్ ఆధ్వర్యంలో టూ విల్లర్ బైక్ పై అజ్మీర సంతోష్ s/o మాన్సింగ్ మల్హార్ మండలానికి చెందిన వ్యక్తి అక్రమంగా రవాణా చేస్తున్న పది లీటర్ల నాటు సారాను, ఒక టూ వీలర్ ను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుడుంబా అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబా తయారు చేసిన అమ్మిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టుబడిన గుడుంబాను 2 వీలర్ ను తాహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసి, బాధ్యులైన వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు ఆయన వెంట, సిబ్బంది ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**ముత్తారం ఫిబ్రవరి,13 (ప్రజా జ్యోతి)**

మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చేందిన నిమ్మతి ఆశాలు, ఆర్.ఎం.పి డాక్టర్ రాజేందర్ తండ్రి లింగయ్య అనారోగ్యంతో గురువారం రోజున మరణించగా పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అనంతరం అదే గ్రామానికి చెందిన కోలిపాక కనుకమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి ప్రగాడ సానుబూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు, మాజీ పిఎస్సి చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమారు, బి.ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మతి రమేష్, మాజీ సర్పంచ్ దుబాసి శ్రీనివాస్, నాంసాని సమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ లో ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం



**చొప్పదండి,ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి ):**

సరోజని నాయుడు జయంతి పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి లో ఘనంగా జరిగాయి. పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం జలపతి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆంగ్ల భాష లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా ప్రపంచంలో విద్య ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయులు కే శారద, బి సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకునూర్ లో ఘనంగా ఆంగ్ల దినోత్సవ వేడుకలు



**సైదాపూర్: ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లోని ఆకునూర్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆంగ్ల భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంగ్ల భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి జుబెద షేక్ ద్వితీయ బహుమతి పొడిశెట్టి సంజన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి పొడిశెట్టి సంజన ద్వితీయ బహుమతి మండల ప్రగతి గెలుపొందగా విజేతలకు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఠాగూర్ శాంత కుమార్ సింగ్ ఆంగ్ల డిక్షనరీ లను అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శాంత కుమార్ సింగ్,ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్,గూడూరి రవీందర్ రెడ్డి,గోదారి సమ్మయ్య,హరియా,సుజాత,నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ




**హుజురాబాద్, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి :**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) 2025 డైరీ ని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో హుజరాబాద్ టౌన్ సిఐ గుర్రం తిరుమల్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పాత్రికేయులు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పనితీరును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్, కో– కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కాయిత రాములు, జర్నలిస్టులు కేసిరెడ్డి నరసింహారెడ్డి, నంబి భరణి కుమార్, చిట్టంపల్లి సృజన్ తేజస్విరాజ్, చిలుక మరి సత్యరాజ్, పబ్బ తిరుపతి, శ్రీధర్, టేకుల సాగర్, కుడికాల సాయి, పోతురాజు సంపత్, చిర్ర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## హైన దాడిలో లేగదూడ మృతి

★ ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు విజయలక్ష్మి



**చిగురుమామిడి ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి)**

మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన కంది విజయలక్ష్మి వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన లేగదూడపై హైన దాడి చేసి హతమార్చినట్లు బాధిత రైతు విజయలక్ష్మి బోరున విలపిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా రైతు విజయలక్ష్మి మాట్లాడుతూ బుధవారం సాయంత్రం వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన రెండున్నర సంవత్సరాల లేగదుడపై గురువారం తెల్లవారుజామున హైన దాడి చేసి చంపిందన్నారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని చేరవేసినట్లు పేర్కొన్నారు. దాదాపు 25వేల రూపాయలు విలువ చేసే లేగదుడ మృతి చెందడంతో తాము తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కంది విజయలక్ష్మి కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి



**చిగురుమామిడి ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి)**

మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన చెంచల సంపత్ అనే యువరైతు చింత చెట్టు పైనుండి పడి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా సంపత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం సంపత్ మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు.సంపత్ చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు ఇలా మృతి చెందడం పట్ల చాడ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధైర్య పడొద్దని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని చాడ వెంకటరెడ్డి హామీ ఇచ్చారు.ఇద్దరు చిన్న ఆడపిల్లలు ఉన్న మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.పరామర్శించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయినీ అశోక్,సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద వవన్, గ్రామ కార్యదర్శి బోయినీ వల్లభాయ్ పటేల్,మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య,రైతు సంఘం జిల్లా నాయకులు విలాసాగరం అంజయ్య,కార్యవర్గ సభ్యులు బోయినీ సంజీవ్, సూరం ఐలయ్య, తదితరులు ఉన్నారు.

## సీఅండ్ఎండీ,డైరెక్టర్ లను సన్మానించిన సీనియర్ జర్నలిస్ట్



**రామగిరి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**

అడ్రియాల గనిలో పర్యటిస్తున్న సీ అండ్ ఎండీ నునవాత్ బలరాంను, డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లను గురువారం సాయంత్రం సెంటినరీ కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పీవీరావు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాలతో సన్మానించారు.

# సుందరీకరణ డ్యాం కీ - సమస్యలు గ్రామానికా

– సంవత్సరాల నుండి సమస్యలు అనుభవిస్తున్న పట్టించుకోరా

– రూ. 3.50 కోట్ల సుందరీకరణకు ఖర్చు చేస్తున్న, సమాస్య పరిష్కారానికి రూ. 3 లు ఖర్చు చేయరా



**రామగిరి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**

సుందరీకరణ డ్యాం కీ చేస్తూ, సమస్యతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాన్ని పట్టించుకోకుండా గాలికి వదిలేసారని పన్నూరు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్జీ–త్రీ ఏరియా పరిధి లోని మేజర్ సింగరేణి ప్రభావిత గ్రామమైన పన్నూర్ గ్రామాన్ని ఆనుకొని ఉన్న సింగరేణి మినీ డ్యాం వలన గ్రామస్థులు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న, పనులు నిర్వహిస్తున్న సదరు కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించకుండా పెడచెవిన పెడుతున్నారన్నారు. చెరువు చుట్టూ సందులేకుండా తుమ్మచెట్లు, పిచ్చి మొక్కలతో నిండి ఉండడంతో చెరువు కట్టను ఆనుకొని ఉన్న ఇళ్లలోకి విష పూరితమైన పాములు ఇవిధ కీటకాలు వచ్చేవి, కొన్ని సార్లు గ్రామస్థులు పాముకాటుకు గురైన సందర్భాలు కూడా ఉన్నాయనీ వాపోయారు. పలు మార్లు సింగరేణి అధికారుల దృష్టికీ తీసుకువెళ్లిన పట్టింపు కనబరచుక పోవడంతో, గ్రామస్థులమే తలో కొన్ని డబ్బులు వేసుకొని శుభ్రం చేసుకున్నరోజులు ఉన్నాయని వాపోయారు. అయితే ఇటీవల కాలంలో సింగరేణి తల్లి కరుణించి చెరువు కట్టను సుందరీకరణ చేయాలనే ఉద్దేశం తో సుమారు 3.50 కోట్లతో అభివృద్ధి పనులకు కేటాయించగా, చెరువు చుట్టూ శుభ్రం చేసి గ్రామం వైపు శుభ్రపరచక పోవడం, సుందరీకరణకు మూడున్నర కోట్లు ఖర్చుపెట్టి, సమస్య పరిష్కారానికి మూడు రూపాయలు కూడా ఖర్చు చేయకుండా, గ్రామాన్ని చిన్న చూపు చూడడం మమనోవేదనకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి, గ్రామం వైపు ఉన్న చెట్ల పొదలను శుభ్రపరచ గలరని పన్నూరు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వైద్య అధికారులు

పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ – డా.రవీంద్ర నాయక్

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**జమ్మికుంట, ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మండల ప్రాథమిక ఆరో గ్య కేంద్రం, వావిలాల పరిధిలోని జమ్మికుంట–2 ఆరోగ్య ఉప కేంద్రా న్ని రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా గర్భిణీలు, చిన్న పిల్ల లు, మహిళలకు అందిస్తున్న వైద్య సేవలు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి, వైద్య సిబ్బందిని అభినందించారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డుల ను పరిశీలించి, సేవల నాణ్యతపై సం తృప్తి వ్యక్తం చేశారు.... ఆరోగ్య



కేం ద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పలు సూచనలు చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.. అనంతరం వైద్య సిబ్బంది కి డా. రవీందర్ నాయక్ ను పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందునాయక్, డిపిఓ స్వా మి, విలాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, , మహోన్నత పటేల్, శ్యామ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, ఏ ఆన్ యం మంజు ల, రజిత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పించుకుంటు తిరుగుతున్న నిందితుడు అరెస్ట్

– డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసులు

– దొంగతనం కేసులో కోర్టుకు హాజరుకాకుండా తిరుగుతున్న నిందితుడు అరెస్ట్

– పట్టణ సర్కిల్ పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి:**

గతంలో మెట్పల్లి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో పలు దొంగతన కేసులలో నిందితుడైన బీదర్ వాస్తవ్యుడు బానోత్ శేషు ను గురువారం పోలీసులు అరెస్టు చేసినారు. నిందితుడు కొంతకాలంగా కోర్టుకు హాజరు కాకుండా




తప్పించుకుంటూ తిరుగుతుండగా శేషు పై న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారంటూ జారీ చేసినది, నిందితుడిని పట్టుకోవడం కోసం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్ పల్లి డి.ఎస్.పి రాములు ప్రత్యేకమైన బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుడు బీదర్ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందడంతో మెట్పల్లి ఎస్సై 2 రాజ్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుల్ రమణ, జలంధర్ ప్రత్యేకమైన బృందాన్ని పంపి నిందితుడిని పట్టుకోగలిగారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకుని కోర్టులో హాజరు పరచడానికి కృషి చేసిన మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని ఎస్సై కిరణ్ కుమార్ ఎస్సై టు రాజు నాయక్ , ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, మల్లాపూర్ ఎస్సై రాజు సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్ పల్లి డిఎస్పి ఏ రాములు ప్రత్యేకంగా అభినందించినారు.

## సీఐ నిరంజన్ రెడ్డి సన్మానించిన డాక్టర్ రఘు

**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి:**

భారత కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఎంపికైన సందర్భంగా గురువారం బీజేపీ సీనియర్ నాయకులు, నిత్యాసాయి చార్టిబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రఘు, ప్రముఖ వైద్యులు సాగర్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ ఆకుల లింగా రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. పోలీస్ శాఖలో అందించిన సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువాలు, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

### 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో నిబద్ధతగా ఉన్నాం

### 3.1 శాతం మంది కులగణాలలో నమోదు చేసుకోవాలి

### ఈనెల 28 లోపు ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

### బిజెపి మంత్రులు 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేంద్రంలో ఆమోదింప చేయాలి

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం లోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందుతారని , 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అందే విధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భావాన్ లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సామాజికంగా ఆర్థి కంగా వెనుకబడిన వారికి రాజ్యాంగం కల్పించవలసిన హక్కులను క ల్పించ బడిన విధంగా దశాబ్ద కాలంగా వర్గీకరణ నాంచబడిందనీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కల నెరవేరబోతుందని పేర్కొన్నారు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా మన తెలంగాణ రాష్ట్రంలో తీర్పు వ చ్చిన తదుపరి తెలంగాణ రాష్ట్రం దళితులలో ఉండే అటువంటి జనాభా ప్రాతిపదికన సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని పరిగణలోకి తీసుకొని ఏ బి సి వర్గీకరణ చేయబడే విధంగా చట్టం రూపొందింప చేయబడడానికి శాసనసభలో నివేదిక సమర్పింప చేయబడడం జరిగింది అన్నారు బలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ కల్పనలో రాష్ట్ర అత్యున్నతమైనటువంటి న్యాయస్థానం ఒక డెడికేటేడ్ కమిషన్ ద్వారా మాత్రమే బలహీన వర్గాలకు కల్పించేటటువంటి రిజర్వేషన్ సౌకర్యాలను కల్పించేటువంటి అవకాశం ఉంటుందని పేర్కొనడంతో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు వారి జనాభా ప్రాతిపదికన కల్పించేటువంటి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని భావనతోని డేడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం డెడికేటేడ్ కమిషన్ నివేదిక అనుగుణంగా రిజర్వేషన్ సౌకర్యం కల్పింపచేయాలని భావనతోనే శాసనసభలో శాసనమండలిలో నివేదిక సమర్పింప చేయబడిన విషయం మనందరికీ తెలిసినదే అని పేర్కొన్నారు నివేదికకు సంబంధించి కొన్ని రాజకీయ పార్టీలు కానీ కొన్ని ప్రజా సంఘాలు కానీ భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయడంతో వాళ్లలో ఉన్నటువంటి అనుమానాలను కూడా తొలగింప చేయవలిసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది అనే భావనతోని ఏ మాత్రం బేషజాలకు పోకుండా 96. 9 వరకు మాత్రమే ఈ కుల గణనలో ఆ కుటుంబాలు వారి యొక్క వివరాలు ఇవ్వడం జరిగింది అన్నారు మొన్న జరిగిన సర్వే లో 3.1శాతం పెండింగ్ లో ఉంది. మిగిలిన సర్వే పూర్తిగా నిర్వహించే విధంగా మళ్ళీ సర్వే చేస్తున్నాం. అని పేర్కొన్నారు 42శాతం రిజర్వేషన్ల కల్పించటంలో నిబద్ధత గల రాజకీయ పార్టీగా రిజర్వేషన్ విధి విధానాలను కల్పించటంలో ముందుకుసాగుతుంది.. పార్లమెంటు లో బిల్లు ఆమోదం చేసుకొని కేంద్రానికి నివేదించి చట్టపరంగా దానికి అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది. అన్నారు బిజెపి పార్లమెంట్ సభ్యులతో పాటు అన్ని పార్టీలు ఈ బిల్లు ఆమోదం పొందే విధముగా చూడాలి. అన్నారు ఈ 42శాతం రిజర్వేషన్ కల్పనలో యావత్ సమాజం హర్షం వ్యక్తం చేస్తుందనీ పేర్కొన్నారు మతప్రాతిపదికన కాకుండా బలహీన వర్గాలకు వికాసం కల్పించే విధంగా బండి సంజయ్ ఆలోచన చేయాలి. అన్నారు కిషన్ రెడ్డి బండి సంజయ్ కేంద్రంలో మంత్రి వర్గ సభ్యులుగా ఉన్నారు మీపైన బాధ్యత ఉన్నది అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు మాటలకు పరిమితం కాకూడదు రాష్ట్ర ప్రభుత్వం అయిన కేంద్ర ప్రభుత్వం అయిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల రూపకంగా అమలు చేయబడలని సంకల్పంతోని 3.1 శాతం సర్వే తిరిగి చేపట్టడం రేపు శాసనసభలో దాని బిల్లు ఆమోదింప చేసుకొని కేంద్రానికి పంపడం జరుగుతుంది ఉన్నారు ఈ నిర్ణయం పట్ల యావత్ సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది అన్నారు బలహీన వర్గాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితం కాకుండా చేతల రూపకంగా వారికి 42 శాతం రిజర్వేషన్ హక్కు కల్పింప చేయబడే విదంగా చర్యలు చేపట్టడాన్ని సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది అన్నారు తెలంగాణ రాష్ట్రంలో డెడికేటేడ్ కమిషన్ ఈ కులగనన సర్వే చేపట్టడం దానికి అనుగుణంగా వస్తున్నటువంటి జనాభాను కుల గణన తోని వివరాలు సేకరించి దానికి అనుగుణంగా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పింప చేయబడే విదంగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ శాసనసభ ద్వారా బిల్లు ఆమోదింపజేసీ కేంద్రానికి నివేదిస్తాం అన్నారు బండి సంజయ్ విద్వేషాలు రెచ్చగొట్టే విదంగా కాకుండా బలహీన వర్గాలకు సంక్షేమం కాంక్షించే వారిగా ప్రాతిపదికన కల్పింపవలిసిన రిజర్వేషన్ 42 శాతం కల్పింప చేయబడటానికి పార్లమెంట్ లో బిల్లు ఆమోదింపచేసి రాష్ట్రపతి ద్వారా రాజ్యాంగ సవరణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు ప్రస్తుతం నేను పట్టభద్రుల ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది అన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని కూడా మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా ఎన్నుకోవాలని కోరుతున్నాను అన్నారు 14 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు పొన్నాల గార్డెన్ లో పట్టభద్రుల మీటింగ్ లో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పేర్కొన్నారు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రలో భాగంగా దేశంలో ఉన్న కులగణన జరగాలని వారికి అందే ఫలాలు అందించాలని ఆలోచన చేశారు. మొన్న జరిగిన సర్వే లో కొంత మందివి సర్వే జరగలేదు వారీ కోసం ఈ నెల 28వరకు పొడిగించింది. అన్ని కులాల వారికి రిజర్వేషన్ ఫలాలు అందాలంటే అందరు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఉన్నారు కేసీఆర్, కేటీఆర్ వారి వివరాలు సర్వే లో తెలపాలని కోరుతున్నమని పేర్కొన్నారు. సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని వారి వారి వివరాలు తెలియజేస్తేనే అన్ని విధాలుగా అందరికీ ఆంబోదయోగంగా ఉం టుందని ఈనెల 28 వరకు నిర్వహించారు గతంలో పేరు నమోదు చేసుకుని వారు ఇప్పుడు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బండ శంక ర్ కొత్త మోహన్ దుర్గాయ్య గుంటు జగదీశ్వర్ రాధా కిషన్ రావు జిల్లా గంగాధర్ కమటాల శ్రీనివాస్ పూర్ణచందర్ కరి భూమా గౌడ్ రాజేష్ , నల్ల స్వామి రెడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీలక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో లక్షతులసీ అర్చన మాతలచే ఘనంగా కుంకుమార్చన

### కన్నుల పండుగగా తులసార్చన

### అధిక సంఖ్యలో కుంకుమార్చన లో పాల్గొన్న మహిళలు

**జగిత్యాల, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలోని పూరానిపేట శ్రీఅంజనేయా శివ పంచయత్ లక్ష్మి నరసింహా స్వామి వారి ఆలయంలో ఘనంగా కన్నుల విందుగా భక్తుల నడుమ అంగ రంగ వైభవంగా లక్ష తులసి అర్చన చేశారు తులసి దళాలతో అర్చన చేసిన తదుపరి విచ్చేసినటువంటి మహిళలచే శ్రీచక్రంకు కుంకుమార్చన చేశారు ఈ కార్యక్రమాలన్ని ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహా స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యుల ఆధ్వర్యంలో జరిపారు కుంకుమ పూజలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పూజల అనంతరం విచ్చేసి





నటువంటి భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమాలకు హాజరైన వారందరికీ ఆలయ కమిటీ, ఆలయ సేవకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మోటార్ సైకిల్ దొంగల అరెస్టు

**కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 13,ప్రజాజ్యోతి**

మోటార్ సైకిల్లను చోరీ చేస్తున్న ఇద్దరు దొంగలను కరీంనగర్ రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.వారి నుండి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం సుభాష్ నగర్ కు చెందిన వాస తిరుపతి ఈ నెల 4న మధ్యాహ్నం తన తోటి ఉద్యోగిని రైల్వే స్టేషన్లో ట్రైన్ ఎక్కించడానికి వెళ్లి తన మోటార్ సైకిల్ రైల్వే స్టేషన్ నందు పార్కింగ్ ప్లేస్ లో పెట్టాడు, తన స్నేహితుడిని ట్రైన్ ఎక్కించి తిరిగి వచ్చి చూసేసరికి తన మోటార్ సైకిల్ గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు,దీంతో వాస తిరుపతి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించగా గురువారం ఉదయం అపోలో రీచ్ ఆసుపత్రి ఎదుట పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు షేక్ మదర్ (27), పవన్ కుమార్ (35)పట్టుబడ్డారు,వారిని విచారించగా రైల్వే స్టేషన్ లో వారే మోటార్ సైకిళ్ళు దొంగతనం పాల్పడినట్లు గుర్తించారు,వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

# అన్నా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాల పంపిణీ

### ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి13, ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట పట్టణంలోని అన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పత్తి కృ ష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాబోయే నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు పం పిణీ చేశారు.. ట్రస్ట్ చైర్మన్ పత్తి కృ ష్ణారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 16 న ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీ తారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఉచి త సామూహిక వివాహాలకు 11 జం టలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.. ఉచిత సామూహిక వివాహాలకు హాజరయ్యే బంధు మిత్రులకు కూడా భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

# చిట్ ఫండ్ కంపెనీ ఆస్తులు జప్తు చేస్తూ ఆదేశాలు

**కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 13,ప్రజాజ్యోతి**

చిట్ ఫండ్ కంపెనీలు ప్రారంభించి సభ్యులను చేర్పించుకుని డబ్బులు వసూలు చేసి తప్పించుకుని తిరుగుతున్న చిట్ ఫండ్ కంపెనీ ఆస్తులు జప్తు చేస్తూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు,ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయడంతో అక్షర టౌన్ షిప్స్ ఆస్తులను అటాచ్ చేస్తున్నామని సీపీ ప్రకటించారు.రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చిట్ కంపెనీ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం,ఇష్టారీతిన చిట్స్ స్టార్ట్ చేసి సొంత ఆస్తులు కూడబెట్టుకుంటున్న తీరుపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు.చిట్ సంస్థలకు సంబంధించిన ఆస్తులు జప్తు చేసేందుకు తెలంగాణా ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్, డిపాజిటర్ల రక్షణ చట్టం 1999 (19off 1999) 5 చేసే ప్రక్రియ మొదలు పెట్టింది.చిట్ ఫండ్ సంస్థలు ఏర్పాటు చేసి కోట్లలో డిపాజిట్లు వసూలు చేసి చేతులెత్తేసినా వదిలిపెట్టేది లేదని వారి ఆస్తులను జప్తు చేసి మరీ సభ్యులకు న్యాయం చేస్తామని చేతల్లో చూపించారు కరీంనగర్ పోలీసులు,కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర గ్రామంలోని రూ. 11 కోట్ల 50 లక్షల విలువ చేసే 50 ఎకరాల భూమి, వెలిచాల గ్రామంలోని రూ. 2 కోట్ల 70 లక్షల 66 వేల 600 విలువ చేసే 24,606 చదరపు గజాల భూమిని జప్తు చేశామని తెలిపారు.ఈ మొత్త విలువ రూ. 14 కోట్ల 27 లక్షల 66 వేల 689 రూపాయలు ఉంటుందని తెలిపారు. కరీంనగర్ రాజీవ్ చౌక్ లోని అక్షర చిట్ ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్, అక్షర టౌన్ షిప్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థల పేరిట సభ్యులను చేర్పించుకుని వారు చెల్లించిన చిట్ డబ్బులు తిరిగి చెల్లించకుండా అధిక వడ్డీ ఆశ చూపించి పలు చోట్ల భూములు కొనుగోలు చేశారని సీపీ వివరించారు.తమ డబ్బులు తిరిగి చెల్లించాలని సభ్యులు అడిగితే ఇవ్వకుండా అర్థాంతరంగా సంస్థలను మైసి వేసి సభ్యులను మోసగించారని తెలిపారు. సంస్థ చైర్మన్ హన్మకొండ వడ్డేపల్లి ఎస్బిహెచ్ కాలనీకి చెందిన పేరాల శ్రీనివాస రావు (49), డైరక్టర్లు హన్మకొండ వడ్డేపల్లి ఎస్బిహెచ్ కాలనీ కి చెందిన పేరాల శ్రీ విద్య, హన్మకొండ గోపాలపూర్ కు చెందిన సూరనేని కొండలరావు (45), హన్మకొండ ఖాజిపేట్ విష్ణుపురి కి చెందిన పుప్పాల రాజేందర్ (47), అలువుల వరప్రసాద్ గౌనె రమేష్ లపై గత సంవత్సరం కరీంనగర్ వన్ టౌన్ లో కేసులు నమోదు అయ్యాయి.ఆరు కేసుల్లో అరెస్ట్ అయిన వీరు ఎక్కడెక్క ఆస్తులు కూడబెట్టారో ఆరా తీసిన పోలీసులు వారిని కస్టడీకి తీసుకున్నారు. అనంతరం అక్షర చిట్స్, టౌన్ షిప్ చైర్మన్, డైరక్టర్లకు సంబంధించిన కార్యాలయాలు, ఇండ్లలో సోదాలు నిర్వహించి ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.ఆ తరువాత ఈ ఆస్తూలను జప్తు చేయాలని కోరుతూ సీఐడీ డీజీపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీ అభిషేక్ మోహంతి కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయడంతో అక్షర టౌన్ షిప్స్ ఆస్తులను అటాచ్ చేస్తున్నామని సీపీ ప్రకటించారు.

# సిఐ ఏ నిరంజన్ రెడ్డికి సన్మానం



*మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి:*

గణతంత్ర దినోత్సవం 2025 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ (మెడల్ ఫర్ మెరిటోరియల్ సర్వీస్‌కు )ఎంపికైన మెట్పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్ పల్లి శాఖ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్ పల్లి శాఖ అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్, రవి, అమరేశ్వర్, జాకబ్ కిరణ్, ఆనంద్ బాబు, నాగ నాయక్, రమేష్ రెడ్డి, మారుతీ రెడ్డి, సాగర్ పటేల్, రవీందర్, మహేష్, సదానందం తదితర డాక్టర్ల బృందం పాల్గొన్నారు.సిఐ నిరంజన్ రెడ్డి కి ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం పట్ల డాక్టర్ల బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి పల్లకి సేవ

*జగిత్యాల్ టౌన్, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి )*



జగిత్యాల పట్నంలోని తులసి నగర్ శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు తొలుత ఆలయంలోని మూల విరాట్ కు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు నిర్వహించారు తదుపరివైభవంగా పల్లకి సేవనుతులసి నగర్ లోని వీదులలో స్వామి వారి ఉత్సవ మూర్తి ఊరేగింపు భక్తుల నడుమ పురుషుల కరచనాలతో బాజా బజంత్రీలతో, మహిళల కొలటంలతో ఊరేగింపుగా తీసుకెళ్లి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు తులసినగర్ లో గల లక్ష్మినరసింహస్వా మి ఆలయంలో పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తొలుత ఆలయంలో మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకా లు,అలంకరణలు, పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవమూర్తిని పట్టువస్త్రాలతో అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ, పూర వీధులలో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి, స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఆలయ సేవకులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ సభ్యులను... ఓటు మాకే వేయాలని అభ్యర్థించిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి





*జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి ).*

భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్–నిజామాబాద్– ఆదిలాబాద్ –మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి మద్దతుగా వారితో కలిసి జగిత్యాల పట్టణంలో గురువారం మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ స భ్యులను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత 1వ నెంబర్ పై ఓటు వేసి గెలిపించాల్సింది అభ్యర్థించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, పార్లమెంట్ కో కన్వీనర్ గుం టుక సదాశివం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జగిత్యాల రూరల్ మం డలం అధ్యక్షులు ఇట్నేని రమేష్, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, జగిత్యాల ప ట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జగిత్యాల్ టౌన్ ఇంచార్జ్ మ్యాదరి అశోక్ వీరితో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శుభ్రత లోపించిన జగిత్యాల బస్ స్టాండ్ అనే వార్త కథనానికి ప్రజాజ్యోతి వార్తకు స్పందన



ప్రజాజ్యోతి

13 Feb 2025 - Page 3

**శుభ్రత లోపించిన జగిత్యాల బస్ స్టాండ్**

*జగిత్యాల, ఫిబ్రవరి12,ప్రజా జ్యోతి*

జగిత్యాల న్యూ బస్ స్టాండ్ జెట్ గేట్ మూత్రశాలల వద్ద చుట్టూ ప్రక్కన వాళ్ళు, పలు హోటల్స్ వారు వారి వారి మిగిలిన వ్యర్థ పదార్థాలను బస్టాండ్ లో వేసిన కానీ పట్టించుకునే నాధులే కరువైనారు అలాగే ఎక్కడ పడితే అక్కడ ద్విచక్రవాహనా లు పార్కింగ్ చేస్తున్నా కానీ అధికారులు పట్టించు కోవడం లేదు. ఇలా పరి శుభ్రంగా, మురికి కూపంగా ఉండటం వల్ల వచ్చి పోయే ప్రయాణికుల కు ఇబ్బంది కరంగా మారింది అని ప్రయాణికులు వా పోతున్నారు తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయా ణికులు కోరుతున్నారు

*జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి).*

ప్రజా జ్యోతి దినపత్రికలో 13 ఫిబ్రవరి 2025 గురువారం రోజున ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన అధికారులు ఈ వార్త కథనానికి స్పందించి పరిసరాలని శుభ్రపరిచిందుకు ప్రయాణికులు ఆనందం వ్యక్త పరుస్తున్నారు ఎప్పుడు ఇలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు అధికారులు వెంటనే స్పందించి అక్కడ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచినారు.

